తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9100900931

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

తెలంగాణ శాసనసభ
తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 189 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | శనివారం 14 డిసెంబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

# నేడు సంక్షేమ హాస్టళ్లలో తనిఖీలు

## నిర్వహించనున్న: సీఎం రేవంత్ రెడ్డి



- హాస్టళ్లలోనే విద్యార్థులతో కలిసి భోజనం చేయనున్న సీఎం,అధికారులు
- సీఎంతో పాటు డిప్యూటీ సీఎం,మంత్రులు, సీఎస్ తదితరులు
- రాష్ట్రంలోని అన్నిగురుకులాల్లో పరిస్థితిని సమీక్షించనున్న అధికారులు

4లో

# మహాకుంభ మేళాలో తొలిసారి ఏఐ, చాట్‌బాట్ సేవలు



ఢిల్లీ / శాసనసభ : అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనమైన మహా కుంభమేళా ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్‌రాజ్‌లో వచ్చే ఏడాది జరగనుంది. ఈ నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ పర్యటనకు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ మహాకుంభమేళాకు సంబంధించి పలు ప్రాజెక్టులను ప్రారంభించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ ఉత్సవాల్లో తొలిసారి ఏఐ, చాట్‌బాట్ సేవలు వినియోగించుకోబోతున్నామని పేర్కొన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రోబోటిక్ ఫైర్ టెండర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశప్రజలంతా తరలి రావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఏడాది జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు నిర్వహించనున్న మహా కుంభమేళాకు ఏర్పాట్లు చేస్తున్న కార్మికులను, అధికారులను ప్రధాని అభినందించారు. "ఈ ప్రయాగ్‌రాజ్ భూమిపై కొత్త చరిత్ర సృష్టించబోతోంది. మహా కుంభమేళాతో దేశం సాంస్కృతికంగా, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థితికి చేరుకుంటుంది. ఈ వేడుకను ప్రపంచ దేశాలు చర్చించుకునే మహా యజ్ఞంగా నిర్వహిస్తాం. దీంతోపాటు 35 మీటర్ల ఎత్తు నుంచి నీటిని స్ప్రే చేసే ఆర్టిక్యూలేటింగ్ వాటర్ టవర్‌లు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అగ్నిమాపక సేవల కోసం గత కుంభమేళాకు రూ.6 కోట్లు కేటాయించగా.. ప్రస్తుతం దాన్ని రూ.67 కోట్లకు పెంచినట్లు తెలిపారు.

# ఉత్సవాల పేరుతో కోట్లాది రూపాయలు వృధా, కనీసం విద్యార్థులకు అన్నం పెట్టలేని స్థితిలో సీఎం రేవంత్ రెడ్డి



- హాస్టల్ వార్డెన్లకు కాదు.. రేవంత్ రెడ్డికి శిక్ష వేయాలి. మిగతా »»4లో
- రాష్ట్ర ప్రభుత్వం 49 మంది విద్యార్థులను పొట్టన పెట్టుకుంది
- కేసీఆర్ 1000 పైగా గురుకులాలు స్థాపించారు
- గురుకులాల గౌరవాన్ని ఎవరెస్టు శిఖరం అంత ఎత్తులో పెట్టారు
- ఆడపిల్లల హాస్టళ్లలో చలికాలం వేడి నీళ్లు రాక ఇబ్బంది
- హాస్టల్లో విద్యార్థులకు కేసీఆర్ కడుపునిండా సన్నబియ్యంతో భోజనం పెట్టారు
- మీరు దొడ్డు బియ్యంతో అన్నం పెడుతుంటే ముద్దలాగ అయిన అన్నాన్ని విద్యార్థులు తినలేక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# తెలంగాణలో సినిమా వాళ్లను టార్గెట్ చేస్తున్నారని నిరూపితమైంది:

- అల్లు అర్జున్ అరెస్ట్‌పై కిషన్ రెడ్డి వ్యాఖ్య
- అరెస్ట్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యం..అసమంజసమన్న కిషన్ రెడ్డి
- శాంతిభద్రతల అంశం పోలీసులు చూసుకోవాలన్న కిషన్ రెడ్డి
- వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం సరికాదన్న కేంద్రమంత్రి



శాసనసభ / హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో సినీ తారలను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేస్తున్నారనేది అల్లు అర్జున్ అరెస్ట్ ద్వారా మరోసారి నిరూపితమైందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ అరెస్ట్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యమని, అసమంజసమైనదని విమర్శించారు. సంధ్య థియేటర్ ప్రీమియర్ షోకు సంబంధించి నిర్వాహకులు ముందుగానే అధికారులకు సమాచారం ఇచ్చినట్లుగా చెబుతున్నారని, కాబట్టి ఈ అరెస్ట్ ఉద్దేశపూర్వకమేనని అర్థమవుతోందన్నారు.

4

# సంక్రాంతి నాటికి ఇందిరమ్మ మోడల్ ఇళ్ళ నిర్మాణం పూర్తి



- రాష్ట్రంలో 580 ఇందిరమ్మ ఇళ్ల మోడల్ హౌస్‌లుఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలు యాప్‌లో నమోదు
- ఈనెలాఖారులోగా ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల వివరాల సేకరణ పూర్తి
- రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే లక్ష్యం

4

శాసనసభ / హైదరాబాద్ : వచ్చే సంక్రాంతి నాటికి రాష్ట్రంలో 580 ఇందిరమ్మ మోడల్ ఇళ్ళ నిర్మాణం పూర్తి అవుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా, పాలేరు నియోజకవర్గం పరిధిలోని కూసుమంచి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో రూ.5 లక్షల అంచనా విలువతో చేపట్టనున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మాణానికి ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం లోని మండల కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నమూనాల నిర్మాణం కోసం మొదట డోర్నకల్ నియోజకవర్గంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శంకుస్థాపన చేశామని, ఇపుడు కూసుమంచి తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో మరో నమూనా ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని అన్నారు.

# అప్పుడు బతుకమ్మ ఎత్తుకున్నారు.. ఇప్పుడు ఎందుకు అంటున్నారు..



4లో

శాసనసభ / హైదరాబాద్ : ఇందిరా గాంధీ, సోనియా గాంధీ బతుకమ్మ ఎత్తుకొని తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారని,ఎన్నికల సమయంలో ప్రియాంకా గాంధీ, రాహుల్ గాంధీ బతుకమ్మ ఎత్తుకొని శుభాకాంక్షలు చెప్పారని గుర్తు చేశారు. 1978లో వరంగల్ మహిళలతో కలిసి ఇందిరా గాంధీ బతుకమ్మ ఉత్సవాల్లో

# లోక్‌సభలో ప్రియాంక తొలి స్పీచ్.. రాహుల్ గాంధీ స్పందన ఇదే..!



ఢిల్లీ / శాసనసభ : వయనాడ్ ఎంపీగా గెలిచి లోక్‌సభలో తొలి సారి అడుగుపెట్టారు కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా. తాజాగా రాజ్యాంగంపై జరిగిన చర్చ సందర్భంగా సభలో ఆమె తొలి ప్రసంగం చేశారు. దీనిపై ఆమె సోదరుడు, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. తన తొలి ప్రసంగం కంటే ప్రియాంక స్పీచ్ బాగుందంటూ ప్రశంసలు కురిపించారు. చాలా విషయాలపై ఆమె అద్భుతంగా మాట్లాడారని అన్నారు. ప్రతి విషయాన్ని సమగ్రంగా వివరించారని తెలిపారు.

'ఇది సంవిధాన్.. సంఘ్ బుక్ కాదు': మిగతా »»4లో

# గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక



శాసనసభ / హైదరాబాద్ : గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. డిసెంబర్ 14 నుంచి 20 వరకు నిర్వహించనున్న జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా..తెలంగాణలో విద్యుత్ పొదుపు వేడుకలు జరగనున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర పునరుత్పత్తి విద్యుత్ అభివృద్ధి సంస్థ అధికారులు రూపొందించిన విద్యుత్ పొదుపు క్యాలెండర్-2025ను శుక్రవారం ప్రగతిభవన్‌లో డిప్యూటీ సీఎం ఆవిష్కరించారు. మిగతా »»4లో

# ఇకనైనా రైతులకు క్షమాపణ చెప్పి కేసులు రద్దు చెయ్యి.. సీఎం రేవంత్‌కి కేటీఆర్ డిమాండ్



శాసనసభ / హైదరాబాద్ : లగచర్ల రైతుకు బేడీలు వేసిన ఘటనలో కంది సెంట్రల్ జైలు జైలర్ సంజీవరెడ్డిని సస్పెండ్ చేయడంతో పాటు సూపరింటెండెంట్ సంతోష్ రాయ్‌పై విచారణకు ఆదేశించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. చేసే దరిద్రపు పనులన్నీ రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికిపోగానే అధికారులను బలిపశులను చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. నీ నిజ స్వరూపం రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ తెలిసిపోయిందని తెలిపారు. »»4లో

## షాద్ నగర్ లో యుటిఎఫ్ మహాసభలను జయప్రదం చేయాలి

### మహాసభల వాల్ పోస్టర్ విడుదల

### యుటిఎఫ్ మండల అధ్యక్షుడు పిరాటి అంజయ్య




**యాచారం శాసన సభ న్యూస్( డిసెంబర్ 13) :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లో ఆరవ యుటిఎఫ్ మహాసభలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ మండల అధ్యక్షుడు పిరాటి అంజయ్య అధిక సంఖ్యలో పాల్గొనాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. శుక్రవారం అనంతరం ఆయన మాట్లాడుతూ..పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పి ఆర్ సి తక్షణమే అమలు చేయాలన్నారు. సమగ్ర శిక్షణ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ నాయకులతో మహాసభలు గోడపత్రిక పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎదుల ధనరాజ్, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ తొట్ల యాదయ్య, కోశాధికారి సంజయ్, ఉపాధ్యక్షులు రామ్మోహన్, మహిళ ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారిపై బోలార్డ్స్,ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 13 :** ప్రమాదాల నివారణ, వేగ నియంత్రణ, వాహనాల రాకపోకల కు అంతరాయం కలగకుండా బోల్లార్డు ఏర్పాటు చేయడం ద్వారా వాహనాల యొక్క వేగాన్ని పరిమితం చేయడానికి క్రమమైన వ్యవధిలో నాగార్జునసాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారిపై బోలార్డ్స్ ఏర్పాటు చేయడంతో ప్రమాదా లు నివారించవచ్చని చింతపల్లి ఎస్సై బి యాదయ్య తెలిపారు.నసర్లపల్లి గేటు వద్ద శుక్రవారం నాడు బోలార్డ్స్, ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. రోడ్లభద్రత, మెరుగైన దృష్టి కోసం రాత్రిపూట మెరుస్తున్న ప్రకాశవంతమైన రక్షిత బొల్లార్డ్స్ ఓవర్ స్పీడ్ నుండి కాపాడబడుతాయన్నారు.

## శ్రీదత్తగిరి ఆశ్రమంలో 15న దత్త జయంతి



**జహీరాబాద్, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 13 :** ఝురాసంగం మండలంలోని బర్దిపూర్ శ్రీదత్తగిరి ఆశ్రమంలో ఈనెల 15న దత్త జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం ఆశ్రమ పీఠాధిపతులు 108 వైరాగ్య శిఖామని అవధూత గిరి మహారాజ్, డాక్టర్ సిద్దేశ్వర స్వామి ఆధ్వర్యంలో 21 యజ్ఞ గుండములలో దత్తాత్రేయ యజ్ఞం, 5 యజ్ఞములతో చండి హెూమాన్ని శాస్త్రోక్తంగా ప్రారంభించారు. 3 రోజులు యాగం కొనసాగనున్నట్లు తెలిపారు.

## కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు ఉద్యోగ భరోసా హామీ ఇచ్చిన మంత్రి దామోదర



**శాసనసభ / హైదరాబాద్ :** కాంట్రాక్ట్ ఏఎన్ఎంల ఉద్యోగాలకు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ భరోసానిచ్చారు. రెగ్యులర్ ఎంప్లాయీస్ వచ్చినప్పటికీ,కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను ఉద్యోగం నుంచి తీసేయబోమన్నారు. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో తనను కలిసిన ఏఎన్ఎంలతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. వారి సమస్యలు ఏంటో అడిగి తెలుసుకున్నారు. తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కాంట్రాక్ట్ ఏఎన్ఎంలు కోరగా, ఉద్యోగాల రెగ్యులరైజేషన్ అంశం కోర్టు పరిధిలో ఉందని మంత్రి వివరించారు. ఏఎన్ఎం రెగ్యులర్ పోస్టుల భర్తీకి ఈ నెల 29న జరుగుతున్న పరీక్ష యథావిధిగా నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు.కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు 30 మార్కులు వెయిటేజీ ఇస్తున్నామని, ఎగ్జామ్‌కు ప్రిపేర్ కావాలని సూచించారు. పోస్టుల సంఖ్యను పెంచాలని ఏఎన్ఎంలు కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం నోటిఫికేషన్ ఇచ్చిన 1931 పోస్టులకు అదనంగా మరో 323 పోస్టులను కూడా ఇదే నోటిఫికేషన్‌లో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. రెగ్యులర్ ఉద్యోగం రానివారిని, చివరివరకూ కాంట్రాక్ట్ ఉద్యోగంలో కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ఏఎన్ఎంల కోరగా, సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామన్నారు.

## అధికారులు ప్రజలకు జవాబుదారీగా పని చేయాలి

### - సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి.

**ఆదిభట్ల, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 13 :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని ఆదిభట్ల మున్సిపాలిటీ పురపాలక పాలకవర్గ సర్వసభ్య సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిసిటీ సంబంధించిన సమస్యలను రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని నిరంతరాయంగా విద్యుత్ సరఫరా కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. మిషన్ భగీరథ వాటర్ కొత్తగా ఏర్పడిన కాలనీలలో సరఫరా కావడం లేదని కౌన్సిలర్లు తమ దృష్టికి తీసుకొచ్చారని త్వరలో అధికారులతో కలిసి కాలనీలలో పర్యటించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేస్తామన్నారు. ఆదిభట్ల మున్సిపాలిటీ అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో చేపడతామన్నారు.గత సరసభ్య సమావేశంలో తీసుకున్న




నిర్ణయాలను విజయవంతంగా పూర్తి చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కామాండ్ల యాదగిరి, కౌన్సిలర్లు కుంట్ల మౌనిక ఉదయపాల్ రెడ్డి, నారని మౌనిక సుధాకర్ గౌడ్, మర్రి అర్చన రామ్ రెడ్డి, కంతి సంధ్యా దయాకర్, నల్లవోలు లావణ్య పాండురంగారెడ్డి, కోరేకలమ్మ జంగయ్య,వనం శ్రీనివాస్,కోల నాగేష్, కొప్పు కృష్ణంరాజు, మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, వివిధ శాఖల అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు.

## లోయపల్లిలో హనుమాన్ దీక్ష స్వాముల ఇరుముడి మహెూత్సవం





**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 13 :** మంచాల మండలం లోయ పల్లి గ్రామంలో జరిగిన హన్ మాన్ దీక్ష స్వాముల ఇరుముడి మహెూత్సవంలో పాల్గొని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంచాల మండల వ్యవసాయ సహకార బ్యాంక్ చైర్మన్ వెదిరె హన్మమంత్ రెడ్డి. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ హనుమాన్ గురుస్వామి చేతుల మీదుగా హనుమాన్ స్వాముల ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగిందని హనుమాన్ దీక్ష నియమంతో కూడుకున్నదని చాలా కఠినతరమైనదని ప్రతి ఒక్కరు భక్తి మార్గం అనుసరించినట్లయితే ముక్తి లభిస్తుందని ఆయన అన్నారు. ఇరుముడి మహెూత్సవంలో మంచాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వింజమూరి రాంరెడ్డి, వ్యవసాయ సహకార బ్యాంక్ డైరెక్టర్లు జెనిగె వెంకటేష్ యాదవ్, వేణు గోపాల్ రావు,మంచాల మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొర్ర మోతీ రాం నాయక్, సుంకరి పాండరి నాథ్ గౌడ్, నాయకులు దాసు గౌడ్, కొర్ర శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20 తర్వాత రాష్ట్రవ్యాప్తంగా జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె


### - గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ).



**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 13 :** ఈనెల 20 తర్వాత రాష్ట్రవ్యాప్తంగా జేఏసీ ఆధ్వర్యంలో సమ్మె ఉంటుందని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు తెలిపారు.ఈమేరకు శుక్రవారం నాడు జిల్లా గ్రామ పంచాయతీ ఆఫీసులో ఏ ఓ కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన మాటప్రకారం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలపెట్టుకోవాలని అన్నారు.అధికారంలోకి వచ్చి ఏడాది కావచ్చినా హామీల మాట ఎత్తడం లేదని విమర్శించారు.పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు,పంచాయతీరాజ్ కమిషనర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ,ప్రతిపక్ష నాయకులకు వినతి పత్రాలు అందజేయడం జరిగినది.పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లినా పలితం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే ఈనెల 20 తర్వాత ఎరోజైన రాష్ట్రవ్యాప్తంగా జేఏసీ ఆధ్వర్యంలో సమ్మెకు వెళతామని హెచ్చరించారు.ఈ సమ్మె విజయవంతానికి అన్ని కార్మిక సంఘాలు కలిసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు స్వప్న, జిల్లా నాయకులు పొచమోని కృష్ణ, సి హెచ్ ఎల్లేష్, జి పాండు,ఎన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరీశుడిని దర్శించుకున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**శాసనసభ / హైదరాబాద్:** గ్రామస్థాయిలో ఆధ్యాత్మికతను వెల్లి విరియాలని, ఆలయాలను ఎంతో పవిత్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామిని ఆయన శుక్రవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల దర్శనార్థం యాదగిరగుట్టకు వచ్చిన ఆయనకు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.ఆలయగర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకొని ప్రధానాలయ ముఖమండపంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గవర్నర్‌కు వేదాశీర్వచనం చేయగా, ఇఒ భాస్కర్‌రావు స్వామివారి జ్ఞాపిక, ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం హర్యానా గవర్నర్ విలేఖరుల తో మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయం దివ్యక్షేత్రంగా వెలుగొందుతోందని తెలిపారు.దేశంలో,రాష్ట్రంలో ఆర్థిక ప్రగతి పెరుగుతోంద ని, కానీ ప్రజల్లో ధార్మికత, నీతి, నిజాయితీ, నైతిక విలువలు లాంటి మానవ వనరుల శక్తి ఎంత పెరిగితే దేశం అంత అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డా రు. నీతి, నిజాయితీ లేకుండా అవినీతి ఎక్కువైపోతే సమాజ పతనానికి దారి తీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.దేశంలో విద్యార్థులు



ఎదుర్కొంటున్న ప్రధానమై న సమస్య డ్రగ్ మాఫియా, మత్తుపదార్థాలని, యువత, విద్యార్థుల్లో మార్పు రావాలని,వీటి నుంచి బయటపడాల ని హితవు పలికారు.సమాజంలో మహిళలపై రోజురోజు కు జరుగుతున్న అత్యాచారాలు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామగ్రామాన ధర్మజాల కార్యక్రమాన్ని యాదగిరిగుట్ట దేవస్థానం ప్రారంభించా లని,తద్వారా యువత,విద్యార్థుల్లో మార్పు తీసుకురావా లని సూచించారు.ఆయన వెంట కలెక్టర్ హనుమంత రావు,బిజెపి నేతలు గూడూరు నారాయణరెడ్డి, రచ్చ శ్రీనివాస్, గుంటిపల్లి సత్యనారాయణ, కర్రె ప్రవీణ్‌తో పాటు స్థానిక నేతలు ఉన్నారు.

## నాలుగు రోజులు చింతపల్లి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఏపీజీవీబీ) సేవలకు అంతరాయం

### - చింతపల్లి ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ కే.హెచ్ నాయక్.



**చింతపల్లి, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 13 :** చింతపల్లి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఖాతాదారులకు ఈనెల 28 నుండి 31 వరకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండకపోవచ్చని ఒక ప్రకటనలో తెలియజేసిన చింతపల్లి ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ కే .హెచ్ నాయక్.భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం (డిఎఫ్ఎస్) వారి ఆదేశానుసారం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మాత్రమే పరిమితం అవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు శాఖలు తెలంగాణ గ్రామీణ విలీనం చేయబడి తమ కార్యకలాపాలను కొనసాగిస్తాయి కావున ఈ విభజన క్రమంలో ఏర్పడే సాంకేతిక సమస్యల కారణంగా ఈనెల తేది 28-12-2024 నుండి 31-12-2024 వరకు చింతపల్లి శాఖ లో బ్యాంక్ సేవలు, అన్ని ఆన్లైన్ లావాదేవీలు (మొబైల్ బ్యాంకింగ్, యుపిఐల్, ఏటీఎం ఖాతాదారుల సేవ కేంద్రాలు సి.ఎస్.పి మొదలైనవి) అందుబాటులో ఉండకపోవచ్చు అని అన్నారు. కావున చింతపల్లి మండల ఖాతాదారులు ముందస్తుగా కానీ తదుపరి గాని బ్యాంక్ సేవలు వినియోగించుకోవాలని కోరారు. ఈఅసౌకర్యానికి మేము చింతిస్తున్నామని, ఖాతాదారులు మాకు సహకరించి మీ యొక్క అత్యవసర లావదేవిలు తేదీ 27-12-24 లోపు పూర్తి చేసుకోగలరని తెలియజేశారు.


## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**యాచారం శాసన సభ న్యూస్ ( డిసెంబర్ 13) :** మండల పరిధిలో నల్లవెల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.శుక్రవారం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు జే శ్రావణ్ మాట్లాడుతూ... విద్యార్థులు చిన్ననాటి నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని క్రమశిక్షణతో ఎదగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు అయిన విద్యార్థులు వారి బోధన అనుభవాలను పంచుకొని ఉపాధ్యాయ వృత్తిపట్ల గౌరవాన్ని వ్యక్తపరుస్తూ ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకొస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఎం.డి రేష్మ, ఉపాధ్యాయులు భాస్కరరావు, సంజయ్ కుమార్, ప్రేమ్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లు వేతనాలు చెల్లించాలి

### - మధ్యాహ్నం భోజన కార్మికులు మండల విద్యాధికారి రాందాస్ కు వినతి పత్రం అందజేత.



**మంచాల, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 13 :** మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలని ఈ నెల 16,17 తేదీలలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో పిడికెడు బియ్యం, పిడికెడు పప్పుతో ధర్నా కార్యక్రమం ఉంటుంది. ఈ రెండు రోజులు వంట బందు పెట్టి కార్మికులు దర్నాలో పాల్గొంటారని తెలియజేస్తూ శుక్రవారం నాడు మండల విద్యాధికారి రాందాస్ కు మధ్యాహ్న భోజన పథకం యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సరిత, అలివేలు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## లాగచర్ల రైతుపై కాంగ్రెస్ సర్కార్ క్రూరత్వం

## గుండెపోటుతో వచ్చిన బేడీలతోనే దావకానాకా

### బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ విభాగం మండల అధ్యక్షుడు మండలి గోపాల్



**యాచారం శాసన సభ న్యూస్( డిసెంబర్ 13):.** రంగారెడ్డి జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో ఫార్మాసిటీకి భూసేకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలను నిర్వహిస్తుంటే లగచర్ల రైతులకు సంకెళ్లు వేయడం బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ విభాగం మండల అధ్యక్షుడు మండలి గోపాల్ శుక్రవారం ఖండించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గిరిజన రైతు ఏరియా నాయక్ గుండెపోటుతో వచ్చిన బేడీలతోనే దవఖానకు తీసుకొచ్చి, బేడీలు తీయకుండానే ఈసీజీ, 2 డి టెస్టులు చేయడం పోలీసుల నిర్వాకాన్ని ఆయన తప్పు పట్టారు. జైలు నుండి జీపులోనే సంగారెడ్డి దావకానకు వచ్చిన రైతును తన తల్లిదండ్రులను కలవకుండా పోలీసులు అడ్డుకోవడాన్ని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతులు ఉగ్రవాదుల్లాగా కనిపిస్తున్నారా? అని ప్రశ్నించారు. కొడంగల్ నియోజకవర్గంలో రైతుల ఓట్లతోనే ముఖ్యమంత్రి పదవి పొందారు. ఇప్పుడు రైతులను మర్చిపోయి జైలల్లో పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికి రైతుబంధు, రైతు రుణమాఫీ ఇచ్చిన వాగ్దానాన్ని నిలబట్టుకోలేక పోయారని ఆయన మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో రైతులే ఓడిస్తారని ఘాటుగా విమర్శించారు.

## గంజాయి రవాణా చేస్తే కఠిన చర్యలుతప్పవు

### - సంగారెడ్డి జిల్లా ఎస్పీ సిహెచ్ రూపేష్



**జహీరాబాద్, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 13 :** గంజాయి అక్రమ రవాణా దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ సిహెచ్ రూపేష్ హెచ్చరించారు. శుక్రవారం జహీరాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ ను ఇన్స్పెక్షన్ చేసిన అనంతరం ప్రెస్ మీట్ లో మాట్లాడారు. గంజాయి అక్రమ రవాణా దారులను ఎట్టి పరిస్థితుల్లోనూ వదలమని ఆయన స్పష్టం చేశారు.జహీరాబాద్ పట్టణములో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపట్టామన్నారు.ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా తోపుడు బండ్ల వ్యాపారులు రోడ్లపైకి రావద్దని ఆయన సూచించారు. నేరాల అదుపు కోసం పట్టణంలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. జాహీరాబాద్ లో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు.నేరాల అదుపులో, ట్రాఫిక్ నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు. జహీరాబాద్ పోలీస్ స్టేషన్లో సిబ్బంది కొరత నివారించేందుకు నూతనంగా 24 మంది కానిస్టేబుళ్లను నియమించామన్నారు. జిల్లావ్యాప్తంగా 430 మంది నూతన కానిస్టేబుల్ లు నియమితులయ్యారన్నారు. జహీరాబాద్ డివిజన్ పరిధిలోని సర్కిల్ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ల పనితీరు చాలా మెరుగ్గా ఉందన్నారు. రికార్డుల నమోదు, నేరాల అదుపుకు పోలీసు అధికారులు, సిబ్బంది కష్టపడి పనిచేస్తున్నారని ప్రశంసించారు. పనితీరును మరింత మెరుగుపరుచుకోవాలని సూచించినట్లు ఎస్పీ తెలిపారు. ప్రెస్ మీట్ లో డి.ఎస్.పి రామ్మోహన్ రెడ్డి, సిఐలు శివలింగం, హనుమంతు, పట్టణ ఎస్సై కాశీనాథ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్.పి ల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

### సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి.కిషన్.



**ఆదిభట్ల, శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 13 :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఆర్పీ (రిసోర్స్ పర్సన్స్) లకు జరుగుతున్న అన్యాయం పట్ల, వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు గురించి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తారని అక్కసుతో శుక్రవారం ఉదయం తెల్లవారుజామున నుండి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఆదిభట్ల తుర్కయంజాల్ తదితర మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న (మెప్మా రిసోర్స్ పర్సన్స్) ఆర్పీ లను పోలీసులు వారి ఇండ్లలోకి చొరబడి అక్రమంగా అరెస్టులు చేసి ఆదిభట్ల పోలీస్ స్టేషన్లో నిర్బంధించడాన్ని సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి.కిషన్ తీవ్రంగా ఖండించారు. అనంతరం పోలీస్ స్టేషన్లోనే ధర్నా నిర్వహించి సిఐ రాఘవేందర్ రెడ్డి తో మాట్లాడి సొంత పూచికత్తుతో ఆర్పిలందరినీ విడుదల చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో సుమారు 6000 మంది ఆర్పీలుగా కొనసాగుతున్నారని, వీరు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను మున్సిపాలిటీల్లో ఉన్న ఎస్.ఎస్.జి, ఎస్ఎల్ఎఫ్, టివిఎఫ్ లకు బుక్ కీపింగ్, మహిళలకు బ్యాంకు రుణాలు, స్త్రీ నిధి నుండి రుణాలు ఇప్పించడం, ఆ రుణాలను సకాలంలో చెల్లించేలా చూడడం, మహిళల అభివృద్ధికి మహిళా స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేస్తూ మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి వారికి అవగాహన కల్పిస్తూ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహించి వారికి లోన్స్ ఇప్పించి తిరిగి సక్రమంగా లోన్స్ చెల్లించే విధంగా వారికి అవగాహన కల్పిస్తున్నారని అంతే కాకుండా తెలంగాణకు హరితహారం, పట్టణ ప్రగతి, తడి- పొడి చెత్త వేరు చేయడం, తడి చెత్తతో కంపోస్ట్ తయారు చేయించడం, స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా ఫోన్ లో ఓటింగ్, ఫీడ్బ్యాక్ పనులు చేయడం మున్సిపాలిటీలోని ఓడిఎఫ్ గా మార్చడానికి ఇంటింటికి తిరిగి మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ఎంతో కృషి చేస్తున్నారని అంతే కాకుండా డబుల్ బెడ్ రూమ్ సర్వే, అనాధ పిల్లల సర్వే, బతుకమ్మ చీరల పంపిణీ లాంటి ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చుతూ అభివృద్ధి కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని ఇన్ని పనులు చేస్తున్నప్పటికిని ఏ ప్రభుత్వాలు కూడా వీరిని గుర్తించకపోగా కేవలం రూ. 6000/- ల రూపాయలు మాత్రమే వేతనం ఇస్తూ వీరి పొట్ట కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కనుక తెలంగాణ ఈ రాష్ట్రంలో అమలవుతున్న జీవో నెంబర్ 60 ప్రకారం ఆర్పీలకు కూడా కనీస వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రతి ఆర్పీలకు రూ.10 లక్షల సాధారణ భీమా సౌకర్యం కల్పించాలని ప్రతి నెల రెగ్యులర్ గా ప్రభుత్వమే వారి వ్యక్తిగత ఖాతాల ద్వారా వేతనం చెల్లించాలని, ఒకే రకమైన డ్రెస్ కోడ్ అమలు చేయాలని, హెల్త్ కార్డులు గుర్తింపు కార్డులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం.సత్యనారాయణ, ఆర్పీలు ఝాన్సీ, పార్వతి, మాధవి, సబిత, వినోద, మహేశ్వరి, సువర్ణ, సేనిలత, శివ కుమారి, జ్యోతి, మంజుల, ప్రియాంక, అపర్ణ, రాణి, విజయ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 4న తండ్రి మరణానికి కారణమైన తనయుడు తిరుపతి అనురాగ్ కు జీవిత ఖైదు

### - పెట్రోల్ పోసి నిప్పంటించి తన తండ్రి తిరుపతి రవీందర్ మరణానికి కారణమైన తిరుపతి అనురాగ్ కు జీవిత ఖైదు, వేయి రూపాయల జరిమానా.

### ఆదిభట్ల ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి



**ఆదిభట్ల,శాసనసభ న్యూస్ ప్రతినిధి డిసెంబర్ 13 :** మత్తు పదార్థాలకు బానిసై కన్న తండ్రిని కడతేర్చిన తనయునికి జీవిత ఖైదు ఖరారు చేసింది న్యాయ స్థానం.ఈ కేసు వివరాల్లోకి వెళితే ఆదిభట్ల ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మృతి చెందిన తిరుపతి రవీందర్ అవెన్యూ కాలనీ, తుర్కాయం జల్ గ్రామం నందు కొత్తగా ఇల్లు కొనుక్కొని నివసిస్తూ ఉండేవాడు, అతని పెద్ద కొడుకైన నేరస్థుడు తిరుపతి అనురాగ్ 25 గంజాయి కి అలవాటు పడి, ఏ పని చేయకుండా ఇంట్లో ఉండి తల్లి దండ్రులను ఇద్దరినీ ఇబ్బందులకు గురి చేస్తూ ఉండేవాడు, తండ్రి తనను పదే పదే ఏదో ఒక పని చేసుకొని బ్రతుకమని చెబుతున్నా వినకుండా మత్తుకు అలవాటు పడి తల్లిదండ్రులు చెప్పిన మాటలు వినకుండా తండ్రి తిరుపతి రవీందర్ పై కోపం పెంచుకొని ఎలాగైనా సరే తండ్రిని చంపాలని పథకం ప్రకారం ముందే రెండు లీటర్ బాటిళ్లలో పెట్రోల్ కొనుగోలు చేసి తెచ్చి ఇంట్లో పెట్టుకొని తేదీ 04.04.2024 రోజున మధ్యాహ్నం 2.00 గంటల సమయంలో మృతుడు తిరుపతి రవీందర్ ఇంట్లో భోజనం చేస్తున్న సమయంలో అతని భార్య తిరుపతి సుధ స్నానం చేయడానికి బాత్రూమ్ కు వెళ్ళగా అదే అదనుగా భావించి, బాత్రూమ్ లో స్నానం చేస్తున్న తిరుపతి సుధ బయటకు రాకుండా బయట నుండి బెడ్ రూమ్ కు గడియ పెట్టి తాను అంతకు ముందే తెచ్చిపెట్టుకున్న పెట్రోల్ ను భోజనం చేస్తున్న సమయంలో తనతండ్రి తిరుపతి రవీందర్ మీద పోసి నిప్పు అంటించగా అతను భరించలేక ఇంటిలో నుండి కాలుతున్న మంటలతో బయటకు వచ్చి రోడ్ వెంట పరిగెడుతుండగా నేరస్థుడు వెంటపడి మరి మరలా ఇంకో బాటిల్ లోని పెట్రోల్ పోసాడు.మృతుడు మంటలకు తాళలేక రోడ్ మీద పడి పోగా నేరస్థుడు ఒక పెద్ద బండరాయితో తలమీద వేసి క్రూరంగా హత్య చేసాడు. అప్పట్లో ఆకేసు రాష్ట్రం లో సంచలనం అయింది. మృతుడు తిరుపతి రవీందర్ భార్య తిరుపతి సుధ ఫిర్యాదు మేరకు తేదీ 04.04.2024 న ఆదిబట్ల పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి క్రైమ్. నెం.181/2024, యు/సెక్షన్ 302 ఐపిసి 5 2 2 4 2 24 పట్టుబడి చేసి రిమాండ్‌కు పంపడం జరిగింది. పరిశోధనలో 20 మంది సాక్షులను విచారించి సాంకేతిక సాక్షాలు, సైంటిఫిక్ ఎవిడెన్స్ 18.07.2024 2 2 చార్జ్ షీట్ దాఖలు చేసారు. నేరస్థుడు జైల్ నుండి బెయిల్ మీద రాకుండా జాగ్రతలు తీసుకొని, ప్రాసిక్యూషన్ తరపున కోర్ట్ లో మొత్తం 20 మంది సాక్షులను ప్రవేశ పెట్టి నేరస్తుని కి తేదీ 13.12.2024 రోజున జీవిత ఖైదు, రూ. 1000/- జరిమానా శిక్ష పడేటట్లుగా చేసారు.ప్రాసిక్యూషన్ తరపున అడిషనల్ పి. పి శ్రీమతి ఎస్. శోభా రాణి వాదించారు.కేసు ట్రైల్ సమయంలో కోర్టు కానిస్టేబుల్ జి.లింగమయ్య ఏ ఎస్ ఐ ఎస్. నరసింహ్మా, లైజన్ ఆఫీసర్ సిహెచ్. కృష్ణయ్య, ఏ ఎస్ ఐ ప్రాసిక్యూషన్ కు సహకరించినారు.

## మీసాల తండాలో వెల్లివిరిసిన భక్తి భావం

### భక్తిశ్రద్ధలతో అయ్యప్ప,ఆంజనేయ స్వాముల పూజలు

### నేనావత్ జ్యోతి, జైపాల్ నాయక్ ఆధ్వర్యంలో అన్నదానం





**శాసన సభ ప్రతి నిధి :** యాచారం మండల పరిధిలోని మీసాల తండాలో భక్తిభావం వెల్లివిరిసింది. శుక్రవారం అయ్యప్ప,ఆంజనేయ స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా నేనావత్ జ్యోతి, జైపాల్ నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతిజైపాల్‌నాయక్ మాట్లాడుతూ..అన్ని దానాల కన్నా..అన్నదానం ఎంతో గొప్పదని అన్నారు. స్వాములకు అన్నదానం చేయడంలో ఎంతో సంతృప్తి ఉందని అన్నారు.భక్తిశ్రద్ధలతో స్వాములు ప్రత్యేక పూజలు చేయడం గ్రామానికి,ప్రజలకు ఎంతో మంచిదని అన్నారు.గ్రామంలో ప్రజలు,రైతులు ప్రతి ఒక్కరూ బాగుండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాని అన్నారు. అలాగే గ్రామంలో ఉన్న ఆంజనేయ స్వామికి ఆలయ అభివృద్ధికి తన వంతు సాయం చేస్తానని అన్నారు.

## ప్రతి ఇంటికి కరెంటు మీటర్ కనెక్షన్ ఇవ్వాలి





**తుర్కయంజాల్,శాసన సభ:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ 7వ వార్డ్‌లో ఉన్న జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ కాలనీ ఫేస్-1 లో వందల సంఖ్యలో కుటుంబాలను నివసిస్తున్నప్పటికీ కరెంటు సౌకర్యం లేక ప్రజల తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి ఏడి శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఏడి శ్రీనివాస్ మాట్లాడుతూ కాలనిలో సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి ఇంటికి విద్యుత్ కనెక్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులుడి కిషన్ మున్సిపల్ నాయకులు యం.సత్యనారాయణ జె.ఆశీర్వాదం, పల్లె కృష్ణ,ఎన్.యాదగిరి, డి.శివ ప్రసాద్, కాశీం, నర్సింహ, రవి కుమార్, రవి నాయక్, దేశ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్‌లో 800 క్వింటాళ్ల గంజాయి పట్టివేత



**శాసనసభ /హైదరాబాద్ :** మెదక్ జిల్లా మొగుడంపల్లి మండలం మాడిగిలోని ఆర్‌టీఏ చెక్‌పోస్ట్ వద్ద 800 క్వింటాళ్ల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముంబైకి భారీ ఎత్తున గంజాయి తరలిస్తుండగా, పూణె , గోవా రాష్ట్రాల డిఆర్ఐ స్పెషల్ ఫోర్స్ అధికారులు లారీని వెంబడించి పట్టుకున్నారు. తమను పోలీసులు వెంబడిస్తున్నట్లు గమనించిన లారీ డ్రైవర్ చాకచక్యంగా చెక్‌పోస్ట్ వద్ద లారీ ఆపి, కాగితాలు చూపించిన తర్వాత అక్కడి నుంచి పరారయ్యాడు. లారీ వద్ద ఉన్న డిఆర్ఐ అధికారులు , చెక్‌పోస్ట్ సిబ్బంది చాలా సేపు వేచి చూశారు, కానీ డ్రైవర్ తిరిగి రాకపోవడంతో లారీని చిరాగ్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ లారీని తనిఖీ చేయగా, 800 క్వింటాళ్ల గంజాయి సంచులు లభించాయి. ముంబైలో ఈ గంజాయి ఎవరికి సరఫరా చేయాలనుకున్నారనే విషయాన్ని తెలుసుకునేందుకు అధికారులు విచారణ ప్రారంభించారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ట్రిప్పర్ వ్యక్తి దుర్మరణం



**ఆదిభట్ల, శాసనసభ న్యూస్ డిసెంబర్ 13 :** ద్విచక్ర వాహనాన్ని ట్రిప్పర్ ఢీ కొట్టగా వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఆదిభట్ల ఇన్స్పెక్టర్ రాఘవేందర్ రెడ్డి తెలిపిన విరాల ప్రకారం శీలం కిరణ్ తండ్రి లక్ష్మయ్య, 23 కొంగర గ్రామం, మహేశ్వరం మండలం. రంగారెడ్డి జిల్లా.బైక్ నెం టి.జి12 6989. కొంగర సర్వీస్ రోడ్ నుంచి తుక్కుగూడ వైపు బైక్ పై వస్తుండగా వండర్ లా ఎక్స్ రోడ్డు వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ట్రిప్పర్ టీఎస్ 07 యు ఎం 8112 నడుపుతున్న డ్రైవర్ వి. శ్రీను అనే వ్యక్తి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలై శీలం కిరణ్ అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పంచానామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఇబ్రహీం పట్నం మార్చురీకి తరలించామని సిఐ తెలిపారు.

## చండూర్ లో ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి, లేకుంటే షాప్ సీజ్ - కమీషనర్



**చండూర్ డిసెంబర్ 13 (శాసనసభ న్యూస్) :** గురువారం రోజు అనగా తేది: 12.12.2024 న చండూరు పట్టణ పరిధిలోని ట్రేడ్ లైసెన్స్ తీసుకోకుండా వ్యాపారం నిర్వహిస్తున్న షాపులను మున్సిపల్ కమీషనర్ యం.డి. మున్వర్ అలీ తనిఖి చేసి ఖచ్చితంగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని, ట్రేడ్ లైసెన్స్ తీసుకొని యెడల మీ యొక్క షాపును సిజ్ చేసి, జరిమానా విధించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.

## కిష్టాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే



**చండూర్ డిసెంబర్ 13 (శాసనసభ న్యూస్):** మునుగోడు మండలం లో కిష్టాపురం గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గుర్తింపు సర్వేలో పాల్గొన్న మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ వెంకటేష్, నందిపాటి లింగయ్య, మునుకుట రాములు, శంకర్, శివ, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చండూర్ ఎమ్ ఆర్ ఓ కు ఘనంగా సన్మానం



**చండూర్ డిసెంబర్ 13 (శాసనసభ న్యూస్) :** నల్గొండ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశం లో గురువారం రోజున కమిటీని ఎన్నుకున్నారు. తెలంగాణ తహసీల్దార్ సంఘం జిల్లా అధ్యక్షుడిగా నల్గొండ తహసీల్దార్ పి.శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీజీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షుడిగా ఎస్.కుమార్ రెడ్డి (కట్టంగూర్ ఆర్ఐ), ప్రదాన కార్యదర్శిగా రామకృష్ణ (డీటీ నార్కట్ పల్లి ) లను నియమితులయ్యారు. చండూర్ మండలం ఎమ్ ఆర్ ఓ జి. థశరథ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం రోజు కలెక్టర్ కార్యాలయం ఇ2 ఛాంబర్ ఆఫీసలో నల్లగొండ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మేకల సాగర్ రెడ్డి, రైతు సేవ సహకార సంఘం బ్యాంకు డైరెక్టర్ కట్ట బిక్షం బుక్కె ఇచ్చి శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది.

TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867
తెలంగాణ శాసనసభ తెలుగు దినపత్రిక
శనివారం 14 డిసెంబర్ - 2024

## తెలంగాణలో సినిమా వాళ్లను టార్గెట్ చేస్తున్నారని నిరూపితమైంది

శాంతిభద్రతల అంశం పోలీసులు చూసుకోవాలని, కానీ దానిని పక్కన పెట్టి ఒకరిని వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం సరికాదన్నారు.అల్లు అర్జున్ అరెస్టును, పాలకుల అధికార దుర్వినియోగాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. రాష్ట్రంలోని సినీ నటులను టార్గెట్ చేస్తున్నారనడానికి ఈ అరెస్ట్ నిదర్శనమన్నారు. కాగా, సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు ఈ మధ్యాహ్నం అరెస్ట్ చేశారు. నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టగా, 14 రోజుల రిమాండ్ విధించింది. మరోవైపు, హైకోర్టులో అల్లు అర్జున్‌కు మధ్యంతర బెయిల్ వచ్చింది. ఆయనను చంచల్ గూడ జైలుకు తరలించిన తర్వాత బెయిల్ వచ్చింది.

### గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక:

"2035 నాటికి 40 గిగావాట్ల పునరుత్పత్తి విద్యుత్ స్థాపన లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తోంది. విద్యుత్ పొదుపు, విద్యుత్ సమర్థత సాధనకు అన్ని రంగాల్లో టెక్నాలజీ ఆధారిత చర్యలు తీసుకుంటున్నాం. విద్యుత్ సంరక్షణ మీద విద్యార్థుల్లో చైతన్యం కల్పించేందుకు 168 ఎనర్జీ క్లబ్‌లు ఏర్పాటు చేశాం. ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్ అమలులో దేశంలోనే మొదటి స్థానంలో తెలంగాణ ఉంది. మూడుసార్లు జాతీయ విద్యుత్ పొదుపు అవార్డులు తెలంగాణ అందుకుంది" అని భట్టి వెల్లడించారు.

## లోక్‌సభలో ప్రియాంక తొలి స్పీచ్.. రాహుల్ గాంధీ స్పందన ఇదే..!

లోక్‌సభలో ప్రియాంక గాంధీ తొలి ప్రసంగం భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరుగుతోంది. ఇందులో విపక్షాల తరపున కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె అధికార భాజపా, అరెస్సెస్‌పై ఘాటు విమర్శలు గుప్పించారు. ఒక వ్యక్తి కోసం 142 కోట్ల మంది ప్రయోజనాలను విస్మరిస్తున్నారని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని మార్చాలని భాజపా ప్రయత్నించిందని, కానీ, లోక్‌సభ ఫలితాలతో (అధికార పార్టీకి భారీ మెజార్టీ రాకపోవడాన్ని ఉద్దేశిస్తూ) ఆ నిర్ణయంపై వెనక్కి తగ్గారని ఎద్దేవా చేశారు. రాజ్యాంగం అంటే సంఘ్ రూల్ బుక్ కాదని మండిపడ్డారు.

## నేడు సంక్షేమ హాస్టళ్లలో తనిఖీలు నిర్వహించనున్న సిఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు పలు సంక్షేమ హాస్టళ్లలో తనిఖీలు నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రితో పాటు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు... గురుకుల, రెసిడెన్షియల్ హాస్టళ్లను రేపు వ్యక్తిగతంగా సందర్శించి తనిఖీ చేయనున్నారు. హాస్టళ్లలోనే విద్యార్థులతో కలిసి భోజనం చేస్తారు.హాస్టళ్ల పనితీరును నిరంతరం పర్యవేక్షించేందుకు ఆకునూరి మురళి అధ్యక్షతన స్టేట్ ఎడ్యుకేషన్ కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి కూడా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.ఈ నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లలో మరింత ప్రామాణికమైన ఆహారాన్ని అందించడంతో పాటు మెరుగైన విద్యాబోధన అవకాశాలను పెంపొందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో రేపు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం రాష్ట్రంలోని అన్ని గురుకుల సంక్షేమ హాస్టళ్లలో పర్యటించి పరిస్థితిని స్వయంగా సమీక్షించనుంది.

## అప్పుడు బతుకమ్మ ఎత్తుకున్నారు.. ఇప్పుడు ఎందుకు అంటున్నారు..

పాల్గొనడం ఒక మధుర స్మృతి అని ప్రియాంకా గాంధీ ట్వీట్ చేశారని చెప్పారు. భారత్ జోడో యాత్రతో తెలంగాణకు వచ్చిన రాహుల్ గాంధీ.. రేవంత్ రెడ్డితో పాటు ఇతర నాయకులతో కలిసి బతుకమ్మ ఆడారని చెప్పారు. అంటే.. ఓట్లు ఉన్నప్పుడు మాత్రం కాంగ్రెస్ నాయకులకు బతుకమ్మ గుర్తుకొస్తుందని, ఓట్ల కోసం ఎన్ని ఆటలైనా ఆడుతారని విమర్శించారు. ఓట్లు అయిపోయిన తర్వాత బతుకమ్మ ఎవరిదని, తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ ఎందుకు ఉండాలని కాంగ్రెస్ నాయకులు వెర్రి ప్రశ్నలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నాయకులు ఒళ్లు దగ్గరపెట్టుకొని మాట్లాడాలని సూచించారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించారని, మరి రాష్ట్ర పండుగను అవమానించే విధంగా మాట్లాడుతున్న మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఏం చర్యలు తీసుకుంటారో, ఏం శిక్ష వేస్తారో చెప్పాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఆంబోతులను వదిలిట్లు తెలంగాణ ఆడబిడ్డలపై మాట్లాడటానికి మంత్రులను, కాంగ్రెస్ నాయకులను వదిలిపెట్టారా అన్నది ముఖ్యమంత్రి చెప్పాలన్నారు. బతుకమ్మను తాము విశ్వవ్యాప్తం చేసే ప్రయత్నం చేస్తే. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని మరుగున పడేసే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు.అసలు తెలంగాణ తల్లి రూపాన్ని ఎలా మారుస్తారని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. "ఇవాళ దేశంలో అనేక విగ్రహాలు దేశంలో ఉన్నాయి. మహాత్మా గాంధీ, అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్, పూలే, సేవాలాల్ మహారాజ్, శివాజీ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, భరతమాత వంటి విగ్రహాలు వేల సంఖ్యలో ఉన్నాయి. ఎందుకు పెట్టున్నారు వాటిని ? గౌరవం ఉంది కాబట్టి పెట్టుకున్నారు కానీ ఎవరో జీవో ఇచ్చారని కాదు. అలాగే, తెలంగాణ విగ్రహాలు కూడా తెలంగాణ వ్యాప్తంగా వేల సంఖ్యలో ఉన్నాయి. ఆనాడు ఉద్యమంలో స్ఫూర్తి నింపిన తల్లి కాబట్టి ఆ విగ్రహాలు పెట్టుకున్నాం. దేశంలో భరతమాత విగ్రహాలకు కేంద్ర ప్రభుత్వం జీవో ఇచ్చిందా ? మరి తెలంగాణలో మాత్రం కొత్త విగ్రహాన్ని పెట్టి ఈమెనె మీ తల్లి, ఎవరైనా ఇదే విగ్రహం పెట్టాలి. వేరే విగ్రహం పెడితే కేసులు పెడుతామని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గెజిట్ చేసింది. బ్రిటిష్ ప్రభుత్వం కూడా ఎన్నడూ భరతమాతపై గెజిట్ ఇవ్వలేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ తల్లిపై గెజిట్ ఇవ్వడం చాలా దారుణం. ఘోరతి ఘోరమైన విషయం" అని వ్యాఖ్యానించారు.ఎన్ని జీవోలు ఇచ్చినా, ఎన్ని కేసులు పెట్టినా ఊరూరా ఊరేగించి మరీ మా ఉద్యమ తల్లిని నిలుపుకుంటామని ఎమ్మెల్సీ కవిత తేల్చిచెప్పారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వేల సంఖ్యలో తెలంగాణ తల్లి విగ్రహాలను ఆవిష్కరించుకుంటామని ప్రకటించారు. తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడానికి ప్రజల ఆమోదం ఉన్నట్లయితే జీవోతో పనేముందని ఎమ్మెల్సీ కవిత అడిగారు. కేసులు పెడుతామని బెదిరించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఎందుకింత పిరికితనమని నిలదీశారు. విగ్రహాన్ని కూడా రహస్యంగా తయారు చేయించారని విమర్శించారు.

## గత ప్రభుత్వం బాసర ట్రిపుల్ ఐటీని ట్రబుల్ ఐటీగా మార్చింది

**శాసనసభ / హైదరాబాద్ :** గత ప్రభుత్వం బాసర ట్రిపుల్ ఐటీని ట్రబుల్ ఐటీగా మార్చిందని మంత్రి సీతక్క మండిపడ్డారు. ఇవాళ ఆమె నిర్మల్‌లో మీడియాతో మాట్లాడుతూ..మసగ బారిన ట్రిపుల్ ఐటీ ప్రతిష్టను ఉన్నత స్థితికి తీసుకెళ్లుతామన్నారు. తక్షణ అవసరాల కోసం కోటి రూపాయల నిధులు కేటాయించామని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు పలు సమస్యలను అదృష్టం తీసుకొచ్చారని, వాటన్నింటినీ వీలైనంత తొందరగా పరిష్కరిస్తామన్నారు మంత్రి సీతక్క. ఫుడ్ కాంట్రాక్టర్ డ్రైనేజీ లాప్టాప్ విషయంలో కొన్ని సమస్యలు ఉన్నాయని, ట్రిపుల్ ఐటీ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామ న్నారు మంత్రి సీతక్క. అంతేకాకుండా.. విద్యార్థులు ఆత్మహత్యల వైపు వెళ్లకుండా మానసిక స్థైర్యాన్ని నింపడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నా రు.విద్యార్థులకు బాధలు కలిగినప్పుడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక పోయేదన, ఇప్పుడు వీసీ ఇక్కడే ఉంటున్నారని, మీకు ఏ



సమస్య వచ్చినా వీసి , కలెక్టర్ ఎస్పీ అందరూ అందుబాటులో ఉంటారనే ధైర్యాన్ని ఇస్తున్నారన్నారు మంత్రి సీతక్క. ట్రిపుల్ ఐటీ పిల్లలు మా బిడ్డలే వారి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. విద్యార్థులపై నమోదైన కేసుల విషయాన్ని పరిశీలిస్తాం ..వారి పైన కేసులు తీసివేయడం కోసం తగిన చర్యలు చేపట్టుతా అని ఆమె వెల్లడించారు.

## త్వరలో రేషన్ షాపుల్లో సన్న బియ్యం..



**శాసనసభ / హైదరాబాద్ :** అతి త్వరలో రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లా నిజాం సాగర్ ప్రాజెక్టు నుంచి యాసంగి పంటలకు నీటిని విడుదల చేయడం ఆనందంగా ఉందని తెలిపారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ.. నిజాంసాగర్ ప్రాజెక్టుకు రావడం ఆనందంగా ఉందని, దేశ చరిత్రలోనే 100 ఏళ్ల చరిత్ర గల ప్రాజెక్ట్ నిజాంసాగర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 10 ఏళ్లలో 1.81 లక్షల కోట్ల అప్పు చేసి ఇరిగేషన్ మీద ఖర్చు చేసిందని తెలిపారు. పాలమూరు, సీతారాం ప్రాజెక్ట్, కాళేశ్వరం ప్రాజెక్టల నుంచి ఒక ఎకరంకు కూడా నీళ్ళు పారలేదన్నారు. గత ప్రభుత్వం లక్ష కోట్లతో కట్టిన ప్రాజెక్ట్‌లు కూలిపోయాయని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు తీసుకురావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ సంవత్సరం రూ.22,500 కోట్లను ఇరిగేషన్ మీద ఖర్చు చేస్తున్నామన్నారు.జాతీయ నీటి సంఘం ఇచ్చిన ఆదేశాలతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కింద ఉన్నా మూడు బ్యారేజ్‌లలో నీళ్ళు వినియోగించలేదని అన్నారు. కాళేశ్వరం నీటిని సముద్రంలో వదిలేశామన్నారు. కాళేశ్వరం నీటిని వాడకుండా అత్యధికంగా వరి దిగుబడిని సాధించామన్నారు. కేబినెట్ మంత్రులంతా రైతుల సంక్షేమం కోసం కట్టుబడి పని చేస్తున్నామని తెలిపారు. నాగ మడుగు ఎత్తిపోతల పథకంను పూర్తి చేస్తామని తెలిపారు. లెండి ప్రాజెక్ట్ పూర్తి అయ్యేందుకు చర్యలు తీసుకుంట అన్నారు.ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. 10 నెలల్లో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ప్రవేట్ రంగంలో యువతకు ఉపాధి కలిగేలా పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని అన్నారు. అనవసర విమర్శలు చేసే వారిని పట్టించుకోమన్నారు. జర్నలిస్టులకు మా మద్దతు ఉ ంటదని మంత్రి తెలిపారు.

## ఆర్బీఐకి బాంబు బెదిరింపులు..

**శాసనసభ / హైదరాబాద్ :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బాంబు బెదిరింపు ఈ-మెయిల్ వచ్చింది. ఆర్బీఐ గవర్నర్ కు ఈ మెయిల్ ద్వారా పంపిన బెదిరింపుల్లో బ్యాంకును పేల్చివేస్తామంటూ రష్యన్ భాషలో గుర్తు తెలియని వ్యక్తులు దీన్ని పంపించారు .దీనికి సంబంధించి ముంబైలోని మట రమాబాయ్ మార్గ్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు. అయితే, ఈ-మెయిల్ పంపిన వ్యక్తి ఆచూకీ కోసం ముంబై పోలీసులు ప్రయత్నిస్తున్నారు.అయితే, 2024 నవంబర్ 16వ తేదీన కూడా ఆర్బీఐ కస్టమర్ కేర్ నంబర్‌కు బాంబు బెదిరింపు వచ్చింది. అప్పుడు కాల్ చేసిన వ్యక్తి




"లష్కరే-ఇ-తైబా యొక్క సీఈఓ అని పేర్కొన్నాడు. కాల్ చేయడానికి ముందు ఫోన్‌లో దుండగుడు పాట పాడినట్లు సమాచారం.కాగా, లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ 2008 ముంబై దాడులను నిర్వహిం చింది.ఇది భారతదేశంలోని అత్యంత ఘోరమైన ఉగ్రవాద దాడులలో ఒకటిగా నిలిచింది.

## ఉత్సవాల పేరుతో కోట్లాది రూపాయలు వృధా, కనీసం విద్యార్థులకు అన్నం పెట్టలేని స్థితిలో సీఎం రేవంత్ రెడ్డి

రేవంత్ రెడ్డి ఏడాది పాలనతో గురుకులాలు, హాస్టళ్ళు అన్ని ఆగమైపోయిన పరిస్థితి నెలకొందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ రెడ్డి పాలనలో వేలాదిమంది విద్యార్థులు ఆసుపత్రుల పాలయ్యారని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం 49 మంది విద్యార్థులను పొట్టన పెట్టుకుందని మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రశాంత్ నగర్ ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ హాస్టల్‌ను హరీశ్‌రావు గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వసతీగృహంలో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 3 లక్షల కోట్ల బడ్జెట్ ఉ న్నటువంటి రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టే పరిస్థితుల్లో ప్రభుత్వం లేదని విమర్శించారు.కేసీఆర్ 1000 పైగా గురుకులాలు స్థాపించి గురుకులాల గౌరవాన్ని ఎవరెస్టు శిఖరం అంత ఎత్తులో పెట్టారని హరీశ్‌రావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ళకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు విడుదల చేస్తున్నామని చెప్పారని అన్నారు కానీ.. ఈ ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌కు జూన్ నుంచి నవంబర్ వరకు ఆరు నెలలుగా మెస్ చార్జీల చెల్లింపులు జరగలేదని పేర్కొన్నారు. దాదాపు 9.50 లక్షల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. హాస్టల్ వార్డెన్లు బంగారం కుదవబెట్టి అప్పులు తెచ్చి విద్యార్థులు ఆకలి తీరుస్తున్నారని తెలిపారు. మెస్ చార్జీలు సకాలంలో చెల్లించకపోతే విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఎలా పెడతారని ప్రశ్నించారు. విద్యార్థులు ఆస్పత్రి పాలైతే ఉపాధ్యాయులను, వార్డెన్లను సస్పెండ్ చేస్తా అంటున్నావ్.. శిక్ష రేవంత్ రెడ్డికి వేయాలని సూచించారు. మెస్ చార్జీలు పెండింగ్‌లో పెట్టింది రేవంత్ రెడ్డి, కాబట్టి శిక్ష ముఖ్యమంత్రికి వేయాలన్నారు.ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ఇప్పటివరకు మెస్ చార్జీలు విడుదల చేయలేదని హరీశ్‌రావు అన్నారు. రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయి కానీ చేతలు గడప కూడా దాటవని ఎద్దేవా చేశారు. రాష్ట్రమంతా ఇదే పరిస్థితి ఉందేమో అని వ్యాఖ్యానించారు. గత సంవత్సరం విద్యార్థులకు ప్లేటు, గ్లాసు, స్పూన్, టవల్స్, స్కూల్ యూనిఫార్మ్ అన్ని సకాలంలో అందాయని.. కానీ ఈ సంవత్సరం ఇవేవీ ఇవ్వలేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రాజీవ్ గాంధీ పుట్టిన రోజుకు రేవంత్ రెడ్డి ఫుల్ పేజీ పేపర్ యాడ్ ఇస్తున్నారు..పార్ట్ టైం ఉద్యోగులకు 8 నెలలుగా జీతాలు ప్రభుత్వం ఇవ్వడం లేదని అన్నారు. 8 నెలల నుంచి జీతాలు చెల్లించకపోతే వారు ఎలా పని చేస్తారు? వాళ్ల కుటుంబాన్ని ఎలా పోషిస్తారని ప్రశ్నించారు. ఎస్సీ గురుకుల పాఠశాలల్లో ఆరు నెలలుగా కాస్మెటిక్ చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. ఇదీ రేవంత్ రెడ్డి ఏడాది పాలన అని విమర్శించారు. కోతలు ఎక్కువ చేతలు తక్కువ అని ఎద్దేవా చేశారు.వికారాబాద్ జిల్లా తాండూరులో ఫుడ్ పాయిజన్ వల్ల బాలికలు ఆసుపత్రిలో పాలైతే వారిని పరామర్శించేందుకు వెళు ్తుండగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్‌ను ప్రభుత్వం అడ్డుకోవడం దుర్మార్గమని హరీశ్‌రావు విమర్శించారు. ఇవి నీ ప్రాధాన్యతలు అని మండిపడ్డారు.

## అల్లు అర్జున్ అరెస్ట్‌పై స్పందించిన బండి సంజయ్

**శాసనసభ / హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్ సంచలనంగా మారింది. అయితే.. అల్లు అర్జున్ అరెస్ట్‌పై సినీ, రాజకీయ ప్రముఖులు స్పందిస్తున్నా రు.ఈ నేపథ్యంలోనే కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎక్స్ వేదికగా..



అల్లు అర్జున్ అరెస్ట్‌పై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ నటుడు అల్లు అర్జున్ ను కనీసం బట్టలు మార్చుకోవడానికి కూడా సమయం ఇవ్వకుండా నేరుగా బెడ్ రూం నుండి తీసుకెళ్లడం దుర్మార్గమైన చర్య, అగౌరవకరమని బండి సంజయ్ అన్నారు. భారతీయ సినిమాకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఆయన స్థాయికి ఇది సముచితం కాదని ఆయన పేర్కొన్నారు.సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళ దుర్మరణం చెందడం చాలా దురదృష్టకరం, అయితే భారీ జనసందోహాన్ని అదుపు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ఇది ఎత్తిచూపుతోందని, 'పుష్ప: ది రైజ్' అఖండ విజయం తర్వాత అభిమానులు 'పుష్ప: ది రూల్' పై ఎన్నో ఆశలు పెట్టుకున్నారన్నారు. ఇంతటి హైప్రొఫైల్ కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయకపోవడమే అసలైన వైఫల్యమని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, ప్రవర్తన ఆమోదయోగ్యం కాదు. ఐకాన్ స్టార్ , అతని అభిమానులు గౌరవం, క్రమశిక్షణకు మారుపేరు, గందరగోళానికి కాదని బండి సంజయ్ అన్నారు.

## సంక్రాంతి నాటికి ఇందిరమ్మ మోడల్ ఇళ్ళ నిర్మాణం పూర్తి

మోడల్ హౌస్‌ను పరిశీలించి తక్కువ ధరతో నాణ్యతతో ఇల్లు ఎలా కట్టాలో పేదలు పరిశీలించి వారి స్థలాలలో నిర్మించుకోవాలని సూచించారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాబోయే నాలుగేళ్లలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నెరవేర్చేందుకు ఈనెల 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ళ యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీటిలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసి మొదటీ విడత ప్రభుత్వం మంజూరు చేసే నాలుగున్నర లక్షల ఇండ్ల కింద ఎంపిక చేస్తామని అన్నారు. 3 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల వివరాలు సేకరణ జరిగిందని, ఈనెలాఖరు వరకు ప్రతి దరఖాస్తుదారుని వివరాలు సేకరణ పూర్తవుతుందని అన్నారు.గతంలో దరఖాస్తు చేసుకొనని కుటుంబాలు ఉంటే ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు సమర్పించవచ్చని, గతంలో దరఖాస్తు చేసుకున్నవారు మరణిస్తే, ఆ కుటుంబ సభ్యులు దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజాప్రభుత్వానికి లేదని, రాబోయే నాలుగేళ్ల 20 లక్షల ఇండ్లు తగ్గకుండా నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్‌లో నమోదు చేస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల డెమో యూనిట్ నిర్మిస్తున్నందున చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ద్వారా 3 లక్షల 57 వేల 869 మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్జీలు పెట్టుకున్నారని, 16 శాతం మేర ఈ దరఖాస్తుల స్క్రూటినీ పూర్తయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీనారాయణ,నేలకొండపల్లి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్లు సీతారాములు, హరినాథ బాబు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్‌డిఒ నర్సింహారావు, మండల ప్రత్యేక అధికారిణి శ్రీలత, హౌసింగ్ ఇఇ శ్రీనివాసరావు, పిఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, కూసుమంచి మండల ఇన్‌ఛార్జి తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఇకనైనా రైతులకు క్షమాపణ చెప్పి కేసులు రద్దు చెయ్యి.. సీఎం రేవంత్‌కి కేటీఆర్ డిమాండ్

భూమి ఇయ్యను అన్నందుకు గిరిజన రైతులను జైలు లో పెట్టడం ఓకేనట.. జైలులో వారిని చిత్రహింసలు పెట్టడం ఓకేనట.. వారి కుటుంబసభ్యులను అర్ధరాత్రి ఇండ్ల మీద దాడిచేసి భయపెట్టడం, బెదిరించడం ఓకేనట.. నెల రోజులుగా వారికీ చెయ్యని నేరానికి బెయిల్ కూడా రాకుండా అడ్డుపడటం ఓకేనట.. గుండె జబ్బుతో ఉన్న పేషెంటుకు బేడీలు వేయించటం కూడా ఓకేనట అని కేటీఆర్ విమర్శించారు. చేసే దరిద్రపు పనులన్నీ రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికిపోగానే అధికారులను బలిపశులను చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై మండిపడ్డారు. నీ నిజ స్వరూపం రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ తెలిసిపోయిందని తెలిపారు. ఇకనైనా క్షమాపణలు చెప్పి కేసులు రద్దు చేయాలని, రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లగచర్ల ఘటనలో రిమాండ్ అయిన హీర్యానాయక్‌కు కంది జైలులోనే బుధవారం మధ్యాహ్నం స్వల్పంగా గండెనొప్పి వచ్చింది. దీంతో జైలు వైద్యులు పరీక్షలు చేశారు. అక్కడే ఈసీజీ తీసి చికిత్స కోసం బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ వైద్యశాలకు తరలించారు. సంగారెడ్డి దవాఖానలో ఈసీజీ ఇతర పరీక్షలు చేసిన వైద్యులు మందులు రాసి పంపించారు. బుధవారం రాత్రి మరోమారు హీర్యానాయక్‌కు గండెనొప్పి రావటంతో తిరిగి సంగారెడ్డి దవాఖానకే తీసుకురాగా వైద్యులు చికిత్స చేసి పంపించారు. గురువారం ఉ దయం హీర్యానాయక్ గండెనొప్పితో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు.జైలు సిబ్బంది అతడిని అంబులెన్స్‌లో కాకుండా జైలు వాహనంలోనే చేతికి బేడీలు వేసి సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తీసుకొచ్చారు. సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్‌కుమార్ నేతృత్వంలో వైద్యులు అశోక్, మజీద్‌ఖాన్ ఈసీజీ, 2డీ ఈకో పరీక్షలు చేయగా ఆసమయంలోనూ రైతుకు బేడీలు తీయలేదు. పరీక్షలు ముగిసిన తర్వాత మెరుగైన చికిత్స కోసం పంజాగుట్టలోని నిమ్స్‌కు తరలించాలని సూపరింటెండెంట్, వైద్యులు నిర్ణయం తీసుకున్నారు. హీర్యానాయక్ చాలారోజులుగా ఛాతి నొప్పితో బాధపడుతున్నట్టు వైద్యులు తెలిపారు. 2డీ ఈకో పరీక్ష చేయగా గుండె బలహీనంగా ఉన్నట్టు గుర్తించామని చెప్పారు. సంగారెడ్డిలో కాథల్యాబ్ లేనందున నిమ్స్‌కు రిఫర్ చేయాలని నిర్ణయించినట్టు వివరించారు. అండర్ ట్రయల్‌లో ఉన్న ఖైదీలకు సంకెళ్లు వేయవద్దని గతంలో కోర్టులు చెప్పినా అవేమీ పట్టించుకోండా కంది సెంట్రల్ జైలు పోలీసులు హీర్యానాయక్‌కు సంకెళ్లు వేసి దవాఖానకు తరలించటం తీవ్ర విమర్శలకు దారితీసింది.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918